01ATP09_01ATP09.qxd 09-03-2024 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 10 మార్చి 2024 | పేజీలు : 04

హరహర మహాదేవ..

శంభో శంకర..

- లేపాక్షిలో మారుమ్రోగిన శివనామస్మరణ
- అంగరంగవైభవంగా సాగిన బ్రహ్మరథోత్సవం
- పురవీధుల్లో ఊరేగిన శివపార్వతులు

పూజల అనంతరం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం హరహర మహాదేవ శంభో శంకర అంటూ ప్రధాన వీధుల గుండా బ్రహ్మరథం భజన మందిరం వరకు కొనసాగింది. సాయంత్రం బ్రహ్మ రథోత్సవం భజన మందిరం నుండి కింది బస్టాండ్ వరకు తీసుకొచ్చారు. సాయంత్రం దూలో ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, రథసంప్రోక్షణ, దవనోత్సవం తీర్థప్రసాదాల వితరణ, మహామంగళహారతి, తదితరు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లేపాక్షిలో శివపార్వతుల బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మ రథోత్సవం భక్తజన సందోహం నడుమ శనివారం అంగరంగవైభవంగా జరిగింది. లేపాక్షి ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది. వేలాది మంది భక్త జనసందోహం నడుమ ఉదయంనఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్‌లు ఆలయ ఇఒ నరసింహ మూర్తి, లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్‌ల నేతృత్వంలో వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి వీరభద్రస్వాములను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రథసంప్రోక్షణ కార్యక్రమం ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. 11 గంటలకు దవనోత్సవం కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రామానందన్ పూజలు నిర్వహించారు. 12.30 గంటలకు ఉపవాసదీక్షతో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా బ్రహ్మరథం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రత్యేక

ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న దృశ్యం

అనంత రాజకీయం హాట్..హాట్..

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి అనంతలో ఫోకస్ - నేడు..రేపు.. లోకేష్ పర్యటనలు
- లోకేష్ పర్యటనతో జెసి పవన్‌రెడ్డి గ్రాండ్ ఎంట్రీ - జిల్లాలో బిజెపికి సీట్లేమిస్తున్నారేంటి.. ఒక లోక్‌సభ, ఒక అసెంబ్లీనా..?

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల్లో రాజకీయం హాట్‌హాట్‌గా మారింది. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల్లోని నేతల మధ్య ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులు, సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల్లో గెలుపుపై ఎవరికి వారు వ్యూహాలు రచిస్తున్నారు. వైసీపీ విషయానికి వస్తే.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు రాజంపేట ఎంపిమిథున్‌రెడ్డి శనివారం ఉమ్మడి అనంతపురం రాజకీయాలపై ఫోకస్ పెట్టారు. వారిద్దరు ఒకే రోజు పర్యటను వచ్చి వేర్వేరు ప్రోగ్రాములలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోగాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాల్లో వేరువేరుగా నియోజకవర్గాల వారీగా వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ఇదే సమయంలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలోని ఓ లాడ్జిలో బస చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను, ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. 1టు వన్ పేరుతో ఒక్కొ నియోజకవర్గం వారితో ఒకసారి మిథున్‌రెడ్డి సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు అసమ్మతులు తదితర వివరాలతో కూడిన నివేదికల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి ఆయా నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మిథున్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించి అసమ్మతిగా ఉన్న నాయకులతో కూడా మిథున్‌రెడ్డి మాట్లాడినట్లు సమాచారం. ఒక్క తాడిపత్రినియోజకవర్గంలో మాత్రం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపి మిథున్‌రెడ్డిలు ప్రత్యేకంగా సమావేశమై ప్రత్యేకంగా ఎమ్మెల్యేపెద్దారెడ్డితోపాటు అక్కడ ఉన్న కీలక వైసీపీ నాయకులు, స్తబ్దతగా ఉన్న నాయకులను పిలిపించి ప్రత్యేకంగా చర్చించడం విశేషం. తాడిపత్రి నియోజకవర్గంపై వైసీపీ అధిష్టాన వర్గం ఫోకస్ పెట్టిన్లు దీనిని బట్టి అర్థం అవుతోంది. శనివారంజిల్లా పర్యటనలో వైసీపీ క్యాడర్‌ను ఉత్తేజ పరిచేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు రాజంపేట ఎంపిమిథున్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పవచ్చు.

నేడు రేపు లోకేష్ పర్యటన :

టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ ఆదివారం, సోమవారం రోజుల్లో అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రోజుకు 3 నియోజకవర్గాల చొప్పున రెండు రోజుల్లో ఆరు నియోజకవర్గాలు ఏర్పాటుచేసే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆదివారం రోజు కళ్యానదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో సోమవారం తాడిపత్రి, శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో

మిగతా 4లో..

ఫయాజ్‌బాషా సేవలకు అభినందనలు

ఫయాజ్ బాషా ట్రస్ట్ ద్వారా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

- పేదలకు ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీలో మంత్రి పెద్దిరెడ్డి
- వైసీపీ ప్రభుత్వంలో 32 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు

తాడిపత్రి,మార్చి9, ప్రభాతవార్త

కులం, మతం పార్టీ చూడకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకొని ఫయాజ్‌బాషా ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఫయాజ్‌బాషాను అభినందిస్తున్నా అంటూ రాష్ట్ర విద్యుత్తు, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఈద్గా వద్ద శనివారం

మిగతా 4లో...

మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఇచ్చిన హామీలు

99% నెరవేర్చాం

పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు....

ఓటమి భయంతోనే అనైతిక పొత్తులు...

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాయదుర్గం, మార్చి 09 ప్రభాతవార్త:

పార్టీలకు, కులమతాలకు వర్గబేదం లేకుండా కేవలం పేదల అభివృద్ధిపే జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యతను ఇస్తు అభివృద్ధి సంక్షేమ ఫలాలు సమానంగా అందిస్తున్నాడని, గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయదుర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు పార్లమెంట్ సమన్వయకర్త శంకర్‌నారాయణ, వైకాపా జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యలు హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటిలను ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 120సార్లు బటన్ నొక్కి రూ.2.60వేల కోట్లు లబ్దిదారుల ఖాతాలకు నేరుగా వేయడం జరిగిందన్నారు. 32.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం, అందులో 16లక్షలు పూర్తిఅయ్యాయన్నారు. జగనన్న 120సార్లు బటన్ నొక్కితే మీరు ప్రజలతో రెండు సార్లు బటన్ నొక్కించాలని కార్యకర్తలకు సూచించారు. రాయదుర్గంలో సౌమ్యుడు, ఎలాంటి అవినీతి మచ్చలేని నాయకుడు మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి కాలవ శ్రీనివాసులు రాయదుర్గం అభివృద్ధికి ఏమీ చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ వికలాంగుడని నడవలేని స్థితిలో నడవలేని స్థితిలో ఓ ప్రక్క బిజేపి, మరోపక్క జనసేన సహాయంతో ఎన్నికలకు సిద్ధం అవుతున్నట్లు జగన్‌మోహన్‌రెడ్డి సిగల్‌గానే పోటీచేస్తాడని అన్నారు. గతంలో ఇచ్చిన 200హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని, మోసపూరిత పాలనకు చంద్రబాబు నిదర్శనమన్నారు. సిక్స్‌ప్యాక్ పేరుతో ప్రజల్లోకి వచ్చి మోసం చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని కుట్రలు పన్నుతున్నాడని ఆరోపించారు. అంతకు ముందు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు తనను ఆదరిస్తూ గుండెల్లో పెట్టుకొని విజయానికి సహకరిస్తున్నారని, ఇంతటి రాజకీయానికి కారకుడైన రాయదుర్గం ప్రజల రుణాన్ని తీర్చుకొని అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వర్షాలు లేక తీవ్ర దుర్భిక్షపరిస్థితులు ఎదుర్కొటున్న రైతులను ఆదుకునేందుకు రాయదుర్గం ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుచేసి ఆర్థికంగా ఆదుకోవాలనే ధ్యేయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తక్కువ వర్షాపాతంతో రైతులకు అత్యధిక లాభాలు తెచ్చిపెట్టే బ్యాంబో(వెదురుచెట్లు)పెంపకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలో వేలాది మందికి జీవనోపాధిని ఇస్తున్న గార్మెంట్ పరిశ్రమకు విద్యుత్ రాయితీ ఇచ్చేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. లోఓల్టేజ్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చంద్రబాబు అంభ ఫలుకు జగదాంభ ఫలుకు అనే రీతిలో ప్రజల ముందుకు బుక్రథ వినిపించేందుకు వస్తున్నాడని దానిని ఏవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యకర్తల అభిమానంతోనే తాము ఇంత స్థాయికి ఎదిగానని వారి రుణం తీర్చుకునేందుకు రాయదుర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ

మిగతా 4లో..

నారా లోకేష్‌బాబు ఎన్నికల శంఖారావం సభను జయప్రదం చేయండి

- వేలాది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపు
- కళ్యాణదుర్గంలో గ్రూపులున్నా పార్టీ పటిష్టంగా ఉంది
- అందరిదీ ఒకే వర్గం అదే చంద్రబాబు వర్గం
- విలేఖరుల సమావేశంలో టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మార్చి 9 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఈనెల 10వ తేది సాయంత్రం 4 గంటల కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి యువనేత నారా లోకేష్‌బాబు ఎన్నికల శంఖా రావం బహిరంగసభకు విచ్చేస్తున్నారని ఈ బహిరంగసభను దిగ్విజయం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు విజ్ఞప్తి చేసారు. శనివారం రాత్రి తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని అన్నారు. జిల్లాలోనే వెనుకబడి ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఈ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఈ ప్రాంతంలో కూడా బడుగు, బలహీన వర్గాలన్నీ టిడిపికి వెన్నుదన్నుగా నిలస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కళ్యాణదుర్గంలో రెండు వర్గాలు ఉన్నా పార్టీ మాత్రం బలంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వాస్తవానికి వర్గాలు పక్కకు పెడితే అందరిదీ చంద్రబాబు వర్గమేనని స్పష్టం చేసారు. ఇప్పటికే మాజి ఎమ్మెల్యే హనుమంత రాయ చౌదరిని కలుసుకుని పార్టీ విజయం కోసం మద్దతు ఇవ్వాలని అభ్యర్థిచినట్లు తెలిపారు. ఇన్‌ఛార్జిగా ఉన్న ఉమామహేశ్వరనాయుడు అందుబాటులో లేరన్నారు.అయితే టిడిపికి చెందిన అన్ని మండలాల కన్వీనర్లు టిడిని నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే తపనతో పార్టీ గెలవాలనే లక్ష్యంతో పార్టీ వెంట నడుస్తున్నారన్నారు.

విలేఖరులకు అండగా ఉంటా-అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని విలేఖరులను తాను ఎపుడు అండగా ఉంటానని, ప్రెస్‌క్లబ్‌తో పాటు విలేఖరులకు జర్నలిస్టుల కోసం ప్రత్యేక కాలనీ నిర్మించేందుకు తనవంతుగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. విలేఖరుల సమస్యలను పరిష్కరించడంలో తానెప్పుడూ మందుంటానని పేర్కొన్నారు.

మైనార్టీలకు గోరంత సాయం అందించని జగన్

- మాజీ మంత్రి కాలవ

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, మార్చి 09 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు అనేక హామీ ఇచ్చి మైనార్టీలకు సంక్షేమంలో పెద్దపీట వేస్తామని చెప్పి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వచ్చే స్వయం ఉపాధి పథకాలను రద్దుచేసి, మైనార్టీలకు ఎక్కడా కూడా గోరంత సాయం అందించకుండా కేవలం ప్రచార ఆర్భాలకు కాలం గడుపుతున్నాడని మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు, రాయదుర్గం తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శనివారం పట్టణంలోని 27వ వార్డులో మన కోసం మన శీనన్న కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా వెళ్లి సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సైకిల్ కుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లీ మైనార్టీలు ఎక్కువగా ఉన్న 27వ వార్డులో ప్రచారం నిర్వహించామని, ఇక్కడ సానుకూల వాతావరణం నెలకొందని, ముఖ్యంగా మహిళల్లో ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని, గెలిపించుకుంటేనే మైనార్టీల సంక్షేమం సాధ్యమౌతుందన్నారు. మైనార్టీలకు షాధితోఫాలో 10వ తరగతి పాస్‌అయితేనే అర్హులని నిబంధనలు పెట్టడం వల్ల నూటికి 10మంది కూడా అర్హత సాధించడం లేదన్నారు. చంద్రబాబు హయాంలో షాధితో చాలా ఉదారంగా అందించామని, మైనార్టీలు ఎక్కడ పెళ్లి చేసుకున్నా ఆ ఆడ్డబిడ్డ దండ్రికి చంద్రబాబునాయుడు తోడుగా ఉన్నాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మసీదులను మరమ్మతులు చేశామని, షాదిఖానాలకు డబ్బులు అందించామని, అనేక మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలు మేము అమలుచేవా మన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాకా చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని, మైనార్టీలను అనిచివేతకు గురిచేస్తున్నాడన్నారు. కావున మైనార్టీలు అందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని దృడంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. కావున వారి ఆదరాబిమానాలతో, మద్దతుతో నేను రాయదుర్గం నియోజకవర్గంలో 50వేలకు తగ్గకుండా మెజార్టీ సాధిస్తానని ఆయన స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ కడ్డిపుడి బహబూబ్‌బాషా, టంకశాల హనుమంతు, పోరాళ్ల ధనార్జున, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ ఈఒపై నాయకుల వీరంగం

- ఆలస్యంగా వచ్చి ప్రోటోకాల్ పాటించలేదని రుబాబు - రథోత్సవాన్ని రాజకీయం చేయడమేంటి..?

వాగ్వాదానికి దిగిన దృశ్యం

హిందూపురం, మార్చి 9 ప్రభాతవార్త

లేపాక్షి బ్రహ్మ రథోత్సవం వేడుకల్లో స్థానిక అధికార పార్టీ నాయకులు ఓవరాక్షన్ వివాదాస్పమైంది. వివరాలు ఇలా వున్నాయి. మహాశివరాత్రి పర్వదినం అనంతరం శనివారం రథోత్సవానికి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్, ఇఒ నరసింహమూర్తి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయం నుండి ఆది దంపతుల ఉత్సవమూర్తులను మధ్యాహ్నం 12 గంటలకు తీసుకుని ఊరేగింపుగా రథం వద్దకు తీసుకొచ్చి ప్రతిష్ఠించాలని ముందుగానే నిర్ణయించారు. ఈ మేరకు కరపత్రాల్లో ముద్రించి నాయకులకు కూడా స్వయంగా తెలిపారు. నిర్ణీత సమయం కావడంతో 12 గంటల తరువాత ఉత్సవమూర్తులను భక్తులు ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. అనంతరం ఆలస్యంగా దేవాలయానికి చేరుకున్న వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఇఒ నరసింహమూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడారు. ఆరు నెలల క్రితం కాలు విరిగి పూర్తిగా నడవలేని స్థితిలో నరసింహమూర్తి ఉన్నప్పటికి వాదులాడుతూ తోసివేసే ప్రయత్నం చేశారు. ఇతని సహకుడిపై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఇఒపై వాగ్వాదం చేశారు. వేలాది మంది పర్యాటకులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లేపాక్షికి విచ్చేశారు. ఆలయం నుండి కిందకు వస్తున్న సందర్భంలో ఆలయ చైర్మన్ రామానందన్‌తోను, ఇఒ నరసింహమూర్తితో వాగ్వాదం చేస్తున్న సంఘటన చూసిన పలువురు పర్యాటకులు అక్కడ చేరుకున్నారు. ఆలయ ఇఒతోను వారు చేస్తున్న వాగ్వాదం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆలయాన్ని అందగా అలంకరించి చక్కటి పూజలు చేస్తున్న సంఘటన తాము కళ్లతో చూశామని అలాంటి వారిపై ఈ విధంగా విచ్చలవిడిగా వ్యాగ్వాదం చేయడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయంలో జరిగే ఉత్సవాలు సజావుగానే వున్నాయని వారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పర్యాటకుల సమక్షంలోనే వారిపై వివాదానికి దిగి దాడి చేయడం మంచి పద్ధతి కాదని వారికి సూచించారు.

02ATP27_02ATP27.qxd 09-03-2024 PM 11:17 Page 1

గవిసిద్దేశ్వరుడికి భస్మాభిషేకం...

డి.హీరేహాళ్, మార్చి 09 ప్రభాతవార్త:

108లింగాలను దర్శించుకుంటున్న భక్తులు... భస్మాభిషేకం అలంకరణలో గవిసిద్దేశ్వరుడు...

శివరాత్రి పూజలు అనంతరం మరుసటి రోజు గవిసిద్దేశ్వరస్వామికి వీబూతితో అలంకరించి భస్మాభిషేకం పూజలు నిర్వహించడం అనవాయితీ, డి.హీరేహాళ్ మండలం హెచ్ఎస్ తాండ, హెచ్.సిద్దాపురం గ్రామాలకు సమీపంలో ఆటవి ప్రాంతంలో ఇనుప కొండల్లో గవిగంగమ్మ ముందు భాగంలో వెలసి గవిసిద్దేశ్వర స్వామిగా ప్రసిద్ధి చెందారు. గవిసిద్దేశ్వరుడికి కర్ణాటక ప్రాంతం సొందూరు తాలుకా కుమారస్వామి దేవాలయం సమీపంలో ఆటవి ప్రాంతం నుంచి భస్మం(విభూది) తెచ్చి స్వామివారిని అలంకరించి భస్మాభిషేకం పూజలు చేస్తారు. శివరాత్రి పూజల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి అర్చకులు భస్మాభిషేకం పూజలు నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారికి పుష్పాబిషేకం, కుంకుమార్చన తదితర పూజలు చేయించి స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 108లింగాలను దర్శించుకొని ప్రదక్షణలు గావించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు స్వామివారికి మహామంగళహారతితో పూజలు ముగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ పూజల్లో కర్ణాటక ప్రాంతాలు బళ్లారి, హోసపేట, సిరగుప్ప, రాంపురం, అనంతపురం జిల్లాలో పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజు రోజుకు బలం పుంజుకుంటున్న తెలుగుదేశం పార్టీ....

రాయదుర్గం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:

తెదేపా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ..

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు భలం పుంజుకుంటోంది. గత ఐదు సంవత్సరాల జగన్ పాలన పై విసుగు చెంది ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధం అవుతున్నారని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామ సంబంధించిన 29కుటుంబాలు మండల కన్వీనర్ హనుమంతు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచుకున్నారు. వీరిని మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివవాసులు పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలన సైకోపాలన పై మాకు విసుగుపుట్టిందని, బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేస్తానని చెప్పి ఊదరుగొట్టి అతను చేసిందేమీ లేదని, ప్రభుత్వ పాలనపై విసుగుపుట్టి తెలుగుదేశం ప్రభుత్వం పాతన వస్తే పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని బావించి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో కాటా వెంకటేశులు, కాటా వెంకటస్వామి, లక్ష్మిమూర్తి, శశికుమార్, నాయకుల సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన లింగాలబండ

రాయదుర్గం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:

పూజలు అందుకుంటున్న పశుపతినాథుడు

మండల పరిధిలో చదం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ పశుపతినాథుని దేవాలయం(లింగాలబండ) శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి జాగరణతో భక్తాదుల సందడితో శివనామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా చతుర్ముఖ లింగం పశుపతినాథునికి జలాబిషేకం, పుష్పలంకరణ, కుంకుమార్చన, తులసిమంత్రం, రుద్రాబిషేకం, బిల్వార్చన నిర్వహించారు. అనంతరం మంగళహారతులు నిర్వహించచి తీర్థప్రసాదాలు వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి రాయదుర్గం పట్టణం నుండి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి బళ్లారి నగరం నుండి, కర్ణాటక ప్రాంతం నుండి తండోపతండాలుగా భక్తాదులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

కట్ట నిర్మాణానికి విరాళం...

బొమ్మనహాళ్, మార్చి 09 ప్రభాతవార్త:

విరాళం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని దర్గాహోన్నూరు గ్రామంలో టిడిపి జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ వై.కేశప్ప జమ్మి అంకాళమ్మ కట్ట నిర్మాణానికి శనివారం కాలనీ వాసులకు తన వంతఉ సహాయంగా రూ.5వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కేశప్ప విరాళం అందించడంతో జమ్మిమాను కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మరి వన్నూరప్ప, వి.నాగప్ప, విఎల్.రామాంజినేయులు, వై.హనుమంతు, వి.నాగరాజు, ఆనంద్, ముక్కన్న, వన్నూరుస్వామి, రఫీ, చెన్నప్ప, వన్నప్ప, శివరాజ్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఫ్లెక్సీల చించివేత..

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

రోడ్డు పక్కన చించి వేసిన ఫ్లెక్సీలు

నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్‌యార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు ఎల్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు దొడగట్టరోడ్డులోని బైపాస్ క్రాస్ వద్ద ఏర్పాటు చేశారు. వీటిని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సగానికి కోసేశారు. ఇది స్థానికంగా చర్చనీయాంశమైంది. మోహన్‌రెడ్డి రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే వారు ఎవరైనా ఇలా చేశారా.. అనే కోణంలో చర్చ జరుగుతోంది. బిసి ఈక్వెషన్ కింద తలారి రంగయ్యకు ఎమ్మెల్యే టికెట్ ఇ వ్వడం జరిగింది. పార్టీ మరో ఆలోచన చేసి ఉంటే మోహన్‌రెడ్డికే స్థానిక ఎమ్మెల్యే టికెట్ వచ్చి ఉండేదని ప్రచారం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌రెడ్డి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని ప్రిస్టేజ్‌గా తీసుకొని దుండగులను గుర్తించే పనిలో వైసీపీ నిమగ్నమైంది.

నేడు జరుగు శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

రాయదుర్గం, మార్చి 09 ప్రభాతవార్త:

విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు చేపట్టిన శంఖారావం కార్యక్రమం నేడు(ఆదివారం) మధ్యాహ్నం 1గంటకు పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న రాయల్ డిగ్రీ కళాశాల వద్ద జరుగుతుంని ఈ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు, తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయదుర్గం శివారుల్లో ఉన్న రాయల్ డిగ్రీ కళాశాలలో శంఖారాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటు కార్యక్రమంలో బాగా పనిచేసిన కార్యకర్తలకు, పనితీరును మెరుగుగా కనబరిచిన యూనియన్ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు ప్రత్యేకంగా అభినందలు జరుగుతాయన్నారు. రాయదుర్గం పట్టణానికి తొలిసారిగా నారా లోకేష్‌బాబు విచ్చేస్తున్న సందర్భంగా నేడు(ఆదివారం)మధ్యాహ్నం అందరూ కూడా ఇంటి గంటలోపు రాయల్ డిగ్రీ కళాశాల వద్దకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కావున పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

మేమంతా సురేంద్రబాబు వెంటే.. తేల్చి చెప్పిన కళ్యాణదుర్గం మైనార్టీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

మైనార్టీ నాయకులతో మాట్లాడుతున్న సురేంద్రబాబు

మేమంతా సురేంద్రబాబు వెంటనే ఉంటామని కళ్యాణదుర్గంకు చెందిన మైనార్టీ నాయకులు తేల్చి చెప్పారు. శనివారం మైనార్టీ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి కలిసిన కళ్యాణదుర్గం టిడిపి-జనసేన కూటమి అభ్యర్థి సురేంద్రబాబుతో మాట్లాడారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు సైతం మైనార్టీలో కీలకంగా ఉన్న షమీర్ ఇంటికి వెళ్లి సైతం కలిశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులంతా మీకే సహకరిస్తామని వారు తెలిపినట్లు సురేంద్రబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను సురేంద్రబాబు దృష్టికి తేవడంతో ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సురేంద్రబాబును కలిసన వారిలో షమీర్‌తోపాటు జిలాన్, అన్వర్, కిట్టుగాళ్ల రామాంజినేయులు, నబి రసూల్ (గోల్డ్‌స్మిత్), సాయినాథ్ (చేనేత నాయకుడు) తదితరులు ఉన్నారు.

మీరు చేయరు.. చేసేవారిని చేయనివ్వరు

- కళ్యాణదుర్గం ఎర్రనేల వీధి ప్రజలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 9 ప్రభాతవార్త



బోర్‌వెల్‌ను వెనక్కి పంపుతున్న దృశ్యం

మీరు చేయరు.. చేసేవారిని చేయనీయరని కళ్యాణదుర్గం ఎర్రనేల వీధిలోగల ప్రజలు పేర్కొంటున్నారు. వివరాల మేరకు.. గత నాలుగు నెలలుగా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి వెంటనే వేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తన సంస్థకు చెందిన బోరు యంత్రం వాహనాన్ని ఎర్రనేల కాలనీకి పంపారు. ఈ విషయం తె లుసుకున్న వైకాపా మున్సిపల్ వైస్ చైర్మన్ ఫణి బోరు తామే వేయిస్తామని పోలీసులతో కలిసి అక్కడకు చేరుకుని వేస్తున్న బోరును వేయనీయకుండా అడ్డు తగిలారని బోర్‌వెల్‌ను వెనక్కి పంపారు. దీంతో గ్రామస్తులు ఆగ్రహానికి గురై ఆందోళనకు సిద్ధమవుతున్నామన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా భోళాశంకరునికి ప్రత్యేక పూజలు

బ్రహ్మసముద్రం మార్చి 09 ప్రభాతవార్త,

శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

మండంలోని అన్ని గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా భోళాశంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి జాగారణం సందర్భంగా శివునికి అభిశేకాలు నిర్వహించిన ప్రజలు శనివారం పండుగ సందర్భంగా మండల కేంద్రలో శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివాలయంకు వచ్చిన భక్తాదులకు అన్నదానం చేసిన గ్రామ పెద్దలు.

150కుటుంబాలు టిడిపిలో చేరిక..

బొమ్మనహాళ్, మార్చి 09 ప్రభాతవార్త:

మాజీ మంత్రి కాలవను సన్మానిస్తున్న పార్టీలో చేరిన వారు

మండల పరిధిలోని ఉంతకల్లు మరియు కొరవల్లి గ్రామాలకు చెందిన 150 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి, తెదేపా రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివవాసులు తెదేపా కండువాలు వేసి వారిని పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి అధిక సంఖ్యలో ఇతర పార్టీల వారు చేరుతున్నారని, పార్టీలో చేరిన వారందరూ తెలుగుదేశం పార్టీని అధికారం చేపట్టే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రహాస్, కన్వీనర్ బలరామిరెడ్డి, కేశవరెడ్డి, ముల్లంగి నారాయణస్వామి, బాస్కర్, వెంకటేశులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పురంలో పోలీసుల కవాతు

హిందూపురం టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకే హిందూ పురం పట్టణంలో శనివా రం జిల్లా పోలీసులు, కేంద్ర పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రత లకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకున్నప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు గాను శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పోలీసు దళాలు, సివిల్ పోలీసులు కవాతు నిర్వహించారు. హిందూపురం డిఎస్‌పి కంజక్షన్ ఆధ్వర్యంలో కవాతు జరిగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు సిఐఎస్ఎఫ్ సెంట్రల్ పోలీసు ఫోర్స్ భద్రత భరోసా వుంటుందని తెలియచేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నాఉ. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియచేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలియచేశారు.

యువనాయకుడు నారా లోకేష్ కార్యక్రమంను విజయవంతం చేయండి

బ్రహ్మసముద్రం మార్చి 09 ప్రభాతవార్త,

యువనాయకుడు నారాలోకేష్ అదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గంకు వస్తున్న సందర్భంగా మండలంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని యువనాయకుడికి స్వాగతం పలికి కళ్యాణదుర్గం తెదేపా ఎంయల్ఎ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు మేమందరం మద్దతుగా నిలిచి తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొంటామని మండల వ్యాప్తంగావున్న కార్యకర్తలు నాయకులు తెలియజేయాలని మండల కన్వినర్ శ్రీరాములు,మాజిసర్పంచ్‌లు తిమ్మప్పచౌదరి,దండు సత్యనారాయణ, సుభాన్, విరుపాక్షిరెడ్డి. నాగిరెడ్డి, భైరసముద్రం లింగన్న,తదితరులు నాయకులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

గుంతలోకి పడ్డారో గోవిందా...

రోడ్డు మధ్యలో గుంత త్రవ్వి వదిలారు....

కణేకల్లు, మార్చి 09 ప్రభాతవార్త:

రోడ్డు మధ్యలో ఉన్న గుంత

మండల కేందం ప్రభుత్వ ఆసుపత్రి ముందుర గల కొళాయి గుంత తవ్వి వాలుని బిగించారు. దానికి మూత పెట్టడం వదిలేశారు. కానీ రోడ్డు మధ్యలో ఉండటం వలన అటు ఇటు పోయే పాదచారులు చాలా మంది గుంతలో పడి కాల్లు విరిగి కొట్టుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీని ఇలాగే వదిలేస్తే ముందు ముందు చాలా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ గుంతను మూసి వేసే నాథుడే కరువయ్యాడని స్థానికులు వాపోయారు. పంచాయితీ అధికారులు కొళాయి నీళ్లు వదిలే వాలు కోసం త్రవ్విన ఈ గుంతను మూతను ఏర్పాటు చేయకుండా వదిలి వేయడం వలన ప్రమాదాలు నిత్యం జరుగుతూ ఉన్నాయి. కావున మేజర్ పంచాయితీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కుళాయి గుంతపై డోర్‌ను ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

శంఖారావంకు తరలిరండి....

కణేకల్లు, మార్చి 09 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టబోయే శంఖారావం కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని మండల కన్వీనర్ లాలెప్ప కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ నేడు(ఆదివారం)రాయదుర్గం పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న రాయల్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 1గంటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమంలో పనితీరు మెరుగ్గా కనబరిచిన బిఎల్ఏలు, యూనిట్ ఇన్‌చార్జీలకు నారా లోకేష్‌బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారన్నారు. కావున ఈ శంఖారావం కార్యక్రమంలో కణేకల్లు మండలం మరియు పట్టణ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, క్లస్టర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు, బిఎల్ఏలతో పాటు పెద్ద ఎత్తున మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరిక

చిలమత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త

మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్చం అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, లేపాక్షి మండలాలకు చెందిన మాజీ ఎంపిపి హనోక్, నాయకుడు అన్సర్ అహ్మద్‌లు టిడిపి వీడి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో శనివారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

భక్తులకు అన్నదానం

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లేపాక్షిలో పలువురు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. లేపాక్షి వీరభద్ర ఆలయం అన్నదానం ట్రస్ట్, ముదిరెడ్డిపల్లి జగదీష్ మిత్రబృందం, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, భజన మండలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ గోపిచంద్ ఆధ్వర్యంటో మంచినీటి ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు. అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

లేపాక్షి ఆలయంలో పలువురిని సన్మానించిన చైర్మన్

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

సేవలందించిన తలారులను సన్మానించిన దృశ్యం

లేపాక్షి దుర్గ పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ పలువురిని సత్కరించారు. లేపాక్షి బ్రహ్మోత్సవాల్లో భాగస్వాములైన వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గా పాపనాశేశ్వర అన్నదాన ట్రస్టీ సభ్యులు మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, రాంప్రసాద్, రామాంజినేయులు, వెచ్చం రవీంద్రనాథ్, తదితరులను సత్కరించారు. అదేవిధంగా లేపాక్షి బ్రహ్మోత్సవాల్లో సేవలు అందించిన తలారులను ఘనంగా సత్కరించారు. లేపాక్షి బ్రహ్మోత్సవాల్లో భద్రతా ఏర్పాట్లు చేపట్టిన హిందూపురం రూరల్ సిఐ ఈరన్న, లేపాక్షి ఎస్ఐ గోపిలతో పాటు పలువురిని సత్కరించారు. అదేవిధంగా లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి, బిజెవైఎం మండల అధ్యక్షులు రాజు, పురావస్తుశాఖ అధికారి రాము, తదితరులను ఘనంగా సత్కరించారు.

టీడీపీకు ఉరవకొండ మాజీ సర్పంచ్ నర్రా సుజాత దంపతుల రాజీనామా

- త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు పత్రికా ప్రకటన

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకు రాజీనామా చేసిన మాజీ సర్పంచ్ నర్రా సుజాత, ఆమె భర్త నర్రా కేశన్న

తెలుగుదేశం పార్టీకు రాజీనామా చేస్తున్నట్లు ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నర్రా సుజాత, ఆమె భర్త నర్రా కేశన్న తెలిపారు. శనివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంలో ఇప్పటి వరకు పార్టీలో పనిచేయడం జరిగిందని అయితే పార్టీలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు నచ్చక పార్టీను వీడవలసి వస్తోందన్నారు. ప్రధానంగా ధర్మవరం అసెంబ్లీ టికెట్టును పరిటాల శ్రీరామ్‌కు కాకుండా అదీష్టానం ఇతరులకు ఇవ్వడం, లోకేష్‌బాబును అవమానకరంగా మాట్లాడిన వారిని పార్టీలోకి ఆహ్వానించడాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. అందువల్ల పార్టీను వీడుతున్నామని త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోచేరాలని నిర్ణయించు కోవడం జరిగిందన్నారు. ఇన్ని రోజులు తమకు సహకరించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన వారు మానుంచి ఏవైనా ఇబ్బందులు కలిగివుంటే క్షమించాలని కూడా సదరు ప్రకటనలో వారు కోరారు.

వైభవంగా శ్రీకోనరామలింగేశ్వరస్వామి రథోత్సవం

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 9 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కోనలో వెలసిన శ్రీకోనరామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. భక్తులు కొంగుబంగారంగా భావించే శ్రీకోనరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. కోనఉప్పలపాడు, ఓబులాపురం, గ్రామాల నుండే కాకుండా యాడికి, కొట్టాలపల్లి, కుందనకోట, గుడిపాడు, కత్తిమానుపల్లి గ్రామాల నుండే కాకుండా కర్నూల్ సరిహద్దులోని గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన అంగళ్లు భక్తులతో కిటకిటలాడాయి. కోనఉప్పలపాడు సాంబశివుడి బృందం ఏర్పాటు చేసిన చెక్కభజన చూపరులను అకట్టుకుంది. భక్తులకు సాంబశివుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఎద్దులబండ్లలో వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తులు పోటెత్తారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి రథంపై ఉంచి శివ శివ శంభో శంకర అంటూ స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యదాస్థానానికి రథాన్ని తీసుకెళ్లారు. స్థానిక సిమెంట్ కర్మాగారాల నుండి ప్రత్యేక వాలంటీర్ల బృందం, యాడికి సిఐ నాగార్జునరెడ్డి పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టారు.

ఆలూరుకోనలో మాఘమాసం పూజలు

తాడిపత్రిరూరల్, మార్చి 9 ప్రభాతవార్త

శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం చివరి శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

##

03ATP09_03ATP09.qxd 09-03-2024 PM 10:39 Page 1

ప్రశాంత వాతావరణంలో రంజాన్ ప్రార్థనలు జరిగేలా సహకరిస్తాం

- ఆల్ మేవా నేతలకు ఎమ్మెల్యే అనంత భరోసా

ఎమ్మెల్యే అనంతకు వినతిపత్రం అందిస్తున్న ఆల్‌మేవా నేతలు

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో పవిత్ర రంజాన్ మాసంలో ప్రశాత వాతావరణంలో ప్రార్థనలతోపాటు పండుగ జరుపుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆల్‌మేవా నేతలకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. నగరంలోని ఎమ్మెలే ్యకార్యాలయంలో ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ (ఆలిమేవా) నేతలు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 10 నుంచి ఏప్రిల్ 11 వరకు పవిర్త రంజాన్‌మాస ఉపవాస దీక్షల కార్యక్రమం ఉంటుందన్నారు. నగరంలో పవిర్త రంజాన్‌మాసంలో భక్తి శ్రద్ధలతో 30 రోజులపాటు ముస్లిం మైనార్టీలు ఉపవాస దీక్షలు పాటిస్తారన్నారు. ఉపవాస దీక్షల్లో భాగంగా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా నగరంలో మసీదుల వద్ద, ప్రధాన కూడళ్లలో, తాగునీరు, పారిశుద ్య నివారణ, పోలీసు, విద్యుత్ సౌకర్యాలను కల్పించానలి వారు ఈ సంధ్భంగా ఎమ్మెల్యేను కోరారు. మసీదులతోపాటు స్మశాన వాటికల్లో అవసరమైన ఏర్పాట్లను చేపడుతామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫరూక్, నేతలు మగ్బుల్, ఫకృద్దీన్, దౌలా, మహబూబ్ బాషా, జీలాన్, అన్వర్, అబ్దుల్ రషీద్, చాంద్‌బాషా, అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ప్రచార వాహనాలను ప్రారంభించిన టిసి వరుణ్

ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని రాంనగర్‌లో వున్న జనసేన పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ 26 ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ కొట్టే వారి విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రచార వాహనాలను జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు మంగళ గిరిలో ప్రారంభించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రచార వాహనాలు విస్తృతంగా పర్యటిస్తాయన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఈ వాహనాలు పర్యటిస్తాయన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే వీటి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి విజయం తథ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్య దర్శులు పత్తి చంద్ర శేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుం జయ, కిరణ్‌కుమార్, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూర్తి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, నెట్టిగంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమి శెట్టి వెంక టేష్ (పామురాయి), సంతోష్, వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, అంజలి, వర్షిత, నాయకులు విజయ్‌భాస్కర్, నజీమ్, హరికృష్ణ, హరీష్, ఉయిడ్, షెక్ష, వంశీ, విజయ్‌రాయల్, నౌషాద్, ఉదయ్, హరి, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

అనంతపురం పార్లమెంట్‌కు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించండి

- జాతీయ నేతలను కోరిన కనంపల్లి చిరంజీవిరెడ్డి

ఢిల్లీలో బిజెపి నేతలతో చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ స్థానానికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని బిజెపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కనంపల్లి చిరంజీవిరెడ్డి కోరారు. ఢిల్లీలో బిజెపి సీనియర్ నేతలు సంతోష్ బి, శివ ప్రకాష్‌లను ఆయన శనివారం కలిసి తన అభ్యర్థిత్వం పట్ల పరిశీలించాలంటూ బయోడేటాలను అందించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అనంతపురం పార్లమెంట్‌పరిధిలో విస్తృతంగా తీసుకెళ్లినట్లు ఆయన వారికి వివరించారు. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి తమ ప్రాంతంలో కూడా ప్రజలు భాగస్వామ్యం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని బిజెపి పట్ల ప్రజలు ఆసక్తిగా ఉన్నారన్నారు. పార్లమెంట్ అభ్యర్థిత్వానికి తన పేరును పరిశీలించాలని, పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా వారి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. చిరంజీవిరెడ్డితోపాటు బిజెపి సీనియర్ నేతలు ప్రతాప్‌రెడ్డి, అంకాలరెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 543 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ పరీక్షలకు మ్యాథ్స్-1బి, జువాలజీ-1, హిస్టరీ-1 (జనరల్ విద్యార్థులు) 19642గాను 19097 మంది హాజరు అవడం జరిగింది. 543 మంది గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2188గాను, 2072 మంది హాజరు అవడం, 116 మంది గైర్హాజర అవడంజరిగింది. అలాగే శ్రీ వికాస్ జూనియర్ కాలేజీ, అనంతపురంలో 02 విద్యార్థులు మాల ప్రాక్టీస్ కావడం జరిగిందని, కన్వీనర్ 03 పరీక్ష కేంద్రాలను డిఐసి మెంబర్స్ 05 పరీక్ష కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 08 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ 04 పరీక్ష కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

నారాలోకేష్ శంఖారావాన్ని విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొనే శంఖారావాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 11న నగరంలోని పివికెకె కళాశాల (రుద్రంపేట)లో నిర్వహించే శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ ఏపిల్ టి-20 క్రికెట్‌లో అనంత రైజింగ్ స్టార్స్,తాడిపత్రి ఎలెవన్ జట్లు గెలుపోందాయి

- ఏడిసిఏ సెక్రటరి కె.మధు ఆచారి

ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న భార్గవ్, కార్తిక్

అనంతపురం క్లాక్‌టవర్,మార్చి 9,ప్రభాతవార్త

అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో శనివారం జరిగిన ఏడిసిఏ సీనియర్ ఏపిఎల్ టి-20 15వ రౌండ్ మ్యాచ్‌లలో అనంత రైజింగ్ స్టార్స్,తాడిపత్రి లెవన్ జట్లు ప్రత్యర్థి జట్లపై విజయం సాధించాయి.మ్యాచ్‌లను కె.మధు ఆచారి ఏడిసిఏ కార్యదర్శి,ఏజేపి తీర్థ ఏడిసిఏ మాజీ కార్యదర్శి,కోచ్‌లు ఆర్.కుమార్,ఆర్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.బి.గ్రౌండ్‌లో అనంత రైజింగ్ స్టార్స్ వర్సెస్ హిందూపురం యునైటెడ్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది,టాస్ గెలచి అనంత రైజింగ్ స్టార్స్ బ్యాటింగ్ ఎంచుకోంది.19.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేశారు.అనంతరం హిందూపురం యునైటెడ్ క్రికెట్ క్లబ్ 11.2 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేశారు.అనంత రైజింగ్ స్లార్స్ 57 పరుగుల తేడాతో విజయం సాధించింది.ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అవార్డును ఎం.భార్గవ్‌కు జివి.సుప్రజా చౌదరి వర్ష హాస్పిటల్,ఏఎస్ఏ కమ్యూనికేషన్ ఆఫీసర్ కైలాష్ ప్రదానం చేశారు. బి.గ్రౌండ్‌లో టీసిఏ అనంతపురం వర్సెస్ తాడిపత్రి ఎలెవన్ మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి తాడిపత్రి ఫీల్డ్ ఎంచుకుంది. టీసీఏ 20 ఓవర్లలో 10 వికెట్ల నష్టనికి 146 పరుగులు చేశారు. అనంతరం తాడిపత్రి లెవన్ 15 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేశారు.తాడిపత్రి లెవన్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ప్లేయర్ అప్ ది మ్యాచ్‌ను కార్తిక్‌కు మాజీ ఏడిసిఏ సెక్రటరీ ఏజేపి తీర్థ అందించారు.

IIవ తేదీ స్టేట్ బ్యాంక్ ముందు సిపిఎం నిరసన

అనంతపురం క్లాక్‌టవర్,మార్చి 9,ప్రభాతవార్త

వి.రాంభూపాల్

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని,గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు,వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించింది.సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు.ఈ సమాచారాన్ని ఇవ్వడానికి సుప్రీం కోర్టు ఎస్‌బిఐకి మూడు వారాలు గడువు ఇచ్చిందన్నారు.గడువు ముగిసే వరకు మౌనంగా ఉన్న ఎస్‌బిఐ మరో 16 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును అశ్రయించడం కోర్టు దిక్కారమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఎన్నికల బాండ్ల విధానం వల్ల బిజేపి అత్యధికంగా లాభపడింది.రానున్న ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించకుండా బిజేపి ఎస్‌బిఐ ద్వారా పన్నాగం పన్నినట్లు స్పష్టమైవుతోందన్నారు.తన కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కోర్టు చెప్పిన మూడు రోజులలో ఇవ్వలేక పోయిందంటే నమ్మశక్యంగా లేదు.మోడీ ప్రభుత్వం తీసుకోచ్చిన ఒత్తిళ్ళ కారణంగానే ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుందని విమర్శించారు.ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్‌బిఐ అందచేసేలా సుప్రీం కోర్టు చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరుతున్నది.ఎస్‌బిఐ వైఖరిని నిరసిస్తూ వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మార్చి 11న ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద నిరసన కార్యక్రమాలు చేయాలని సిపిఎం నిర్ణయించినట్లు వి.రాంభూపాల్ తెలిపారు.

శింగనమలలో వైద్య సిబ్బంది పర్యటన

- పరిసరాలను శుభ్రం చేయించిన అధికారులు

ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

శనివారం వార్తలో వచ్చిన శింగనమలలో డెంగ్యూ విభృంభజన శీర్షికపై అధికారులు, వైద్య సిబ్బంది స్పందించి గ్రామంలో బిసి కాలనీ, గొల్లవీధిలలో ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నీరు నిల్వ ఉన్న డ్రమ్ములు, తొట్టెలను తొలగించారు. ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు, డయేరియా తదితర వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. మురికి కాలువలు నిల్వ ఉన్న చోట దోమ లార్వాలను నిర్మూలించడానికి అబెట్ మందును పిచికారి చేశారు. దోమలను నివారించడానికికై వ్యాధి సోకిన ఇళ్లల్లో చుట్టుపక్కల ఇళ్లల్లో పైరిత్రం మందును పిచికారి చేసినట్లు మండల వైద్యాధికారి శంకర్‌నాయక్ తెలిపారు. పరిసరాల పరివుభ్రత కొరకు డ్రైనేజీ శుభ్ర పరిచి వ్యాధి నియంత్రణ కొరకు సంబంధిత సచివాలయ సెక్రెటరీ, ఈఓఆర్డి, ఎంపిడిఓకు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోసిహెచ్ఓ గంగాధర్, ఆరోగ్య పర్యవేక్షకులు అశ్వర్థనారాయణ, నాగమ్మ, దివ్యభారతి, రాధ, బాబాఫకృద్దీన్, నాగరాజు, హేమ లత, వరలక్ష్మి, శైలజా, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం →

చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు

- ఊద కట్టలాగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు
- సింగిల్‌గా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నాం
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి

తాడిపత్రి సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



రాయదుర్గం సభలో మాట్లాడుతున్న మంత్రి

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడు, అందుకే ఊత కట్టలాగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ రాబోయే ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నామని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఎన్నికల కురుక్షేత్రంలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువగా శ్రమించి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞాప్తి చేశారు. శనివారం అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి విస్తృత కార్యకర్తల సమావేశాలు వేరువేరుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షులు నరసింహయ్యా యాదవ్, ఎంపి తలారి రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నలభై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయి. మనం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలి. కులమతాలు, పార్టీలు చూడయకుండా సిఎం వైఎస్.జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గతంలో లాగా జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి జరిగిందా..? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పదకమైన గుర్తుపెట్టుకునేలా చేశారా..? ఆరోగ్యశ్రీ అనగానే వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తొస్తారు. అమ్మఒడి, ఆసరా అంటే వైఎస్.జగన్ గుర్తుకువస్తారు అని మంత్రి వెల్లడించారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్.జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారు. 2014లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ మేనిఫెస్టో ఆన్‌లైన్‌లో కూడా లేకుండా చేశ్శారు అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో సిఎం వైఎస్.జగన్‌మోహన్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, సీఎం వైఎస్ జగన్ అనేక మంచి పథకాలు తీసుకొని పేదలకు అండగా నిలిచారు. మంత్రి వివరించారు. మనమంతా వైసీపీ సైనికులుగా పని చేసి వైఎస్.జగన్‌కు మరోసారి అత్యధిక సీట్లు ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలతో చంద్రబాబు మన ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి దొంగ హామీలను నమ్మి మోసపోతే పరిస్థితిలో లేరు అని ఆయన వ్యాఖ్యానించారు. కులం, మతం, పార్టీ చూడకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని సిఎం జగన్ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా 50 శాతం పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందిస్తున్నారు. చెప్పింది చేసే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దు అని కోరుతున్నా అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

కన్నుల పండువగా చిదంబర స్వామి శివరాత్రి మహోత్సవ కార్యక్రమం

- హోరాహోరీగా సాగిన రాతిదూళం లాగుడు పోటీలు

రాతిదూళం లాగుడు పోటీలు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

కూడేరు, మార్చి 9 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా శివనామ స్మరణతో మారుమ్రోగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా మరుట్ల 3వ కాలనిలో మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీచిదంబర స్వామి ఆశీస్సు లతో మరుట్ల 3వ కాలని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు శ్రీ చిదంబర స్వామి భజన బృందం వారి సహకారంతో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 1వ బహుమతి పసుపులేటి రమణ గాజులపల్లి రగామ వేంపల్లి మండలం వారు వృషభాలు మొదటి బహుమతి 30వేలు, 2వ బహుమతి అనంతపురంకు చెందిన ఓబుళపతి ఆచారి వృషభాలు 20వేలు, గార్లదిన్నెకు చెందిన పరమేష్ వృషభాలు 10వేలు గొల్లల దొడ్డి గ్రామం రాయదుర్గం మండలంకు చెందిన వీరేస్ వృషభాలు 5వేలు కైవసం చేసుకున్నాయి. వీరికి బహుమతులు 1వ బహుమతికి 30వేలుకె.చిన్ననారాయణ, కొప్పలకొండ ఫ్యామిలీ 2వ బహుమతి రాగులపాడు పెద్ద పెన్నోబులం, పెద్ద మునెప్ప కుమారుడు రామన్న 20వేలు, 3వ బహుమతి మార రమేష్, నాయుడు 10వేలు, 4వ బహుమతి మస్తానమ్మ కృష్ణమూర్తి 5వేలు రూపాయలు అందజేశారు.

మహిళలల్లో చైతన్యం రావాలి

మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మార్చి 9 ప్రభాతవార్త

మహిళల్లో చైతన్యం వచ్చినప్పుడే ఏ సమస్యనైపా పరిష్కరించుకో గలుగుతామని సునీత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అనంతసాగర్ కాలనీలో పేద మహిళలకు ముడి సరుకులను గాజులను పంపిణీ చేశారు. ముందుగా కేక్‌కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపుకున్నారు.

ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మహిళలకోసం కొత్తగా కృపా కమ్యునిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ప్రారంభిస్తున్నామని త్వరలోనే వాటి ద్వారా మరిన్ని సేవలు చేస్తామన్నారు. సమాజంలో నేటికీ మహిళలు వివక్షతకు లోను అవుతున్నారన్నారు. కారణం విద్యను అభ్యసించకపోవడం వల్ల, చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల, పిరికితనం ద్వారా ప్రతి విషయంలోనూ వెనుకడుగు వేస్తున్నారన్నారు. ఇటీవల అనంతసాగర్ కాలనీలో దాదాపు నీరు సమస్య రావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళల కోసం ధర్నా చేయడం జరిగిందన్నారు. మహిళా దినోత్సవం రోజు మహిళలకు మా శక్తి కొలది, దాత వెంకటనారాయణ సహకారంతో సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దాతలు సహకరిస్తే మరిన్నిసేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. 995916841కు సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో లక్ష్మిదేవి, అంజినమ్మ, సరళ, ముకుందా, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

జగన్‌ను గెలిపించుకుందాం

- నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు

గ్రామస్తులతో పరిచయం చేసుకుంటున్న సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో అ ఖండ మెజార్టీతో జగన్‌ను గెలిపించుకుని ముఖ్యమంత్రిని చేసుకుందామని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పిలుపునిచ్చారు. ఆయన శనివారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండల కేంద్రంలో, జమ్మలదిన్నె, జమ్మలదిన్నె కొట్టాల, ఓబులాపురం గ్రామాల్లో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా గడపగడపకు వెళ్లిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన గురించి ఆరాతీశారు. అవ్వాతాతలను పలకరిస్తూ వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు మళ్లీ కావాలంటే వైఎస్ఆర్‌సిపి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

ఎంఈఓ చంద్రశేఖర్

కూడేరు, మార్చి 9 ప్రభాతవార్త

విద్య హక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతికి ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పని సరిగా ఎన్‌రోల్ చేసుకోవాలని ఆయన ఆరోపించారు. మార్చి 5వ తేది నుంచి ఈ నెల 25వ తేది వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. రిజిస్ట్రేషన్ల వారీగా మొత్తం 25 శాతం ఉచిత సీట్లను భర్తీ చేస్తామన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ చంద్రశేఖర్ కోరారు.

ప్రమాదవశాత్తు మరణించిన వాలెంటరీ భర్త మహేష్‌కు ఘన నివాళి

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కూడేరు, మార్చి 9 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని అంతర గంగా గ్రామ సచివాలయ గ్రామ వాలెంటీర్ భర్త నేసే మహేష్, మరొకరు సాంబమూర్తి శు క్రవారం తాడిమర్రి మండల దాడి తోట దగ్గర బస్సు బైకును ఢీ కొని ప్రమాదవశాత్తు నేసే మహేష్ అక్కడికక్కడే మరణించినట్లు తాడిమర్రి పోలీసుల ద్వారా సమాచారం వచ్చినట్లు బంధువులు తెలియజేశారు. శాంభమూర్తి తీవ్ర గాయాలతో ఉండగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మెరుగన చికిత్స కొరకు తీసుకపోగా ఆయన కూడా చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌సిపి మ ండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నేసే మహేష్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహేష్ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు వెంకటేషులు, గ్రామ ప్రెసిడెంట్ కుమారుడు నరసింహులు, వైఎస్ఆర్‌సిపి యూత్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతలో సిఎన్జీ ధరల తగ్గింపు

- హర్షం వ్యక్తం చేస్తున్న వాహన దారులు..

అనంతపురం కల్చరల్, మార్చి 9 ప్రభాతవార్త

సహజ వాయువు ఇంధనాన్ని ఎక్కువగా ఎంచుకుంటున్న వాహన యజమానులకు

04ATP13_04ATP13.qxd 09-03-2024 PM 11:11 Page 1

ఆర్మీ రిక్రూట్ మెంట్ర్యాలీ నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 22న దరఖాస్తుకు చివరి రోజు - అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి - ఉమ్మడి జిల్లా అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌ర్యాలీ నోటిఫికేషన్‌ని సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు ఈనెల 22వరకు గడువు ఉందన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల అనంతరం మూడు దశల్లో రిక్రూట్ మెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఆన్‌లైన్‌కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్‌లైన్ సీఈఈ), రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 08554-241146 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

అభ్యర్థులకు ముఖ్య సూచనలు : అభ్యర్థి లాగిన్‌లో అవసరమైన విద్యార్హత, శారీరక/వైద్య ప్రమాణాలు, ఉద్యోగ వివరణల వివరాలు జాయిన్ ఇండియన్ ఆర్మీలో అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని అభ్యర్థి సైన్ ఇన్ చేయకుండానే యాక్సెస్ చేయవచ్చున్నారు. యానిమేటెడ్ వీడియోలు ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, దరఖాస్తు చేయాలి, ఆన్లైన్ కామన్ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోసం ఎలా హాజరు కావాలి (సిఇఇ)లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ వర్గం ప్రకారం ఆన్లైన్ కామన్ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌ను ప్రాక్టీస్ చేయడానికి వీలుగా జాయిన్ ఇండియన్ ఆర్మీ(జెఐఎ) వెబ్‌సైట్‌లో కేటగిరీ వారీగా లింక్ అందించబడింది. అభ్యర్థులందరూ అసలు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ) హాజరయ్యే ముందు కనీసం ఒక్కసారైనా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు కలర్‌ప్రింట్ అవుట్‌తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా వేదిక వద్ద ప్రాథమిక దృవీకరణ సమయంలో లేదా ఎంపిక ప్రక్రియ యొక్క ఏదైనా తదుపరి దశలో క్రమరాహిత్యాలు/అక్రమాలు/తప్పుడు సమాచారం గమనించిన పక్షంలో అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్షకు హాజరుకాకుండా డీబార్ చేయబడుతారన్నారు. అభ్యర్థులు ఎంపిక పరీక్ష (ఫేజ్1, 2, 3) మెడికల్‌టెస్ట్ కోసం నివేదించినప్పుడల్లా వారి ఆధార్‌కార్డు (అడ్మిట్‌కార్డులో ప్రదర్శించబడినట్లుగా) గుర్తింపు రుజువుగా తీసుకెళ్లాలన్నారు. ఆన్‌లైన్ సిఇఇ కోసం హెల్ప్ డెస్క్, ఆన్లైన్ సిఇఇకి సంబంధించిన అన్ని ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి హెల్ప్ డెస్క్ ప్రభావవంతంగా ఉంటుందని, అభ్యర్థులు హెల్ప్‌డెస్ క్ ఇ-మెయిల్ ఐడిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ సిఇఇ హెల్ప్‌డెస్క్ అట్ జి మెయిల్ డాట్ కాం, హెల్ప్ డెస్క్ నెంబర్ 022-69567250ని సంప్రదించవచ్చు. హెల్ప్‌డెస్క్ సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

ఫయాజ్‌బాషా సేవలకు అభినందనలు

ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మొదటిపేజి తరువాయి... ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు చేపట్టిన ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, దాత ఫయాజ్‌బాషా,మాజీ మంత్రి శంకరనారాయణ

హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే తరహాలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పేదరికమే కొలమానంగా రాష్ట్రంలోని 32 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని పేర్కొన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెత్తందారులందరూ ఒకవైపు.. పేదలందరి బలంతో జగన్ మరోవైపు ఎన్నికల బరిలో దిగుతున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు ఇప్పటికే రెండుసార్లు ప్రజలను మోసం చేశారని, 2014లో బాబు వస్తే జాబు వస్తుందని నమ్మించి అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారని ఆయన విమర్శించారు. సూపర్ సిక్స్ అని చెప్పుకుంటూ మళ్లీ మోసం చేయడానికి ప్రజల్లో వస్తున్నాడని, ఈ పథకాలు అమలు చేయాలంటే రూ. 2.5 లక్షల కోట్లు అవసరమని మంత్రి పేర్కొన్నారు. అబద్ధాలకు సెన్సార్ లేదు..సూపర్ సిక్స్ అమలు చేసేది లేదు కనుకే చంద్రబాబు ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. చెప్పింది చేసే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉందని, ప్రజలంతా ఆయనకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నవరత్నాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యం అండగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం మనకుందని మాజీ మంత్రి శంకరనారాయణ అన్నారు. తాడిపత్రిలో ప్రజల అండతో మరోసారి వైసీపీ జెండా ఎగురవేస్తామని, ఫయాజ్‌బాషా చేపట్టిన ఈ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలు ఎవరూ ఉండకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలాలకు తోడుగా తాను కూడా ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నానని, ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని దాత ఫయాజ్‌బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీకి హాజరైన లబ్ధిదారులు

ఇచ్చిన హామీలు 99శాతం నెరవేర్చాం

సభకు హాజరైన వైకాపా నాయకులు, కార్యకర్తలు...

మొదటిపేజి తరువాయి.. మాట్లాడుతూ రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. జన్మభూమి కమిటీల్లో తాగుబోతులు, తిరుగుబోతులు ఉండి ప్రభుత్వ పథకాలను ఇష్టానుసారంగా పశ్చ పార్టీ కార్యకర్తలకు కట్టపెట్టిన విషయం మరిచిపోలేదని విమర్శించారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ఒక జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ఎన్నికల్లో మనపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు రెండు బటన్లు నొక్కి వైకాపా అభ్యర్థులను గెలిపించి జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఛైర్మెన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజినేయులు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు పట్ల నిర్లక్ష్యం...!

- జాయిన్ అయిన నెల రోజుల్లో రెండు రోజులే పాఠశాలలు తనిఖీ

- అనంత సంకల్పం పర్యవేక్షణకు డీవైఈవోలకు ఉత్తర్వులు ఇవ్వని వైనం

- ఇదీ అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి తీరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు కోసం నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. జాయిన్ అయిన నెల రోజుల్లో రెండు రోజులు మాత్రమే పాఠశాలలను తనిఖీ చేసింది. పరీక్షల సమయంలో రెండు సార్లు సెలవుపై వెళ్ళడం గమనార్హం.

అనంతపురం జిల్లాలో 40067 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 11 వేల మంది ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులున్నారు. పదో తరగతి పరీక్షల ఫలితాలు శాతం పెంపు కోసం డిసిఈబి ఆధ్వర్యంలో అనంత సంకల్పం పేరుతో వంద రోజులు (ప్రత్యేక తరగతులు) ప్రణాళిక అమలు చేస్తున్నారు. దానిని వంద రోజుల నుంచి దాదాపు 45 రోజులకు కుదించడం జరిగింది. ఈ ప్రత్యేక తరగతులను పర్యవేక్షణ చేయడానికి గత డీఈవోలు మొదట్లోనే కమిటీలు ఏర్పాటు చేసేవారు. కానీ గత ఇన్‌చార్జ్ డీఈవో ఏడి నాగరాజు పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత పెంపును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత జెఎన్‌టియులో నిర్వహించిన సమావేశంలో అనంత సంకల్పం పర్యవేక్షణకు కమిటీలు వేయమని, మీకు మీరే పర్యవేక్షణ చేసుకోవాలని ఇన్‌చార్జ్ డీఈవో హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్‌కు చెప్పడం జరిగింది. దీన్ని చూస్తే ఆయన ఉత్తీర్ణత శాతం పెంపు పట్ల ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు. పదో తరగతి పరీక్షలు ముగిసేంత వరకు తానే ఇన్‌ఛార్జ్ డీఈవోగా కొనసాగడానికి అనేక ప్రయత్నాలు చేశారు. కానీ ఆ ప్రయత్నాలు ఘోరంగా విఫలం కావడం, కొత్త డీఈవో ఖచ్చితంగా వస్తారని తెలుసుకొని పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు విషయాన్ని కొత్త డీఈవో చూసుకుంటారులే అని ఆయన పూర్తిగా గాలికివదిలేయడం జరిగింది. అనంతపురం జిల్లాకు కొత్త డీఈవోగా బి.వరలక్ష్మి గత నెల10న బాధ్యతలు స్వీకరించింది. డీఈవో జాయిన్ అయిన మొదటి రోజే నాలుగు రోజులు సెలవు పెట్టడం జరిగింది. ఆ తర్వాత గత నెల 15న అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఆర్జేడీ పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం పెంపుపై హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, ఎంఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి డీఈవో వస్తామని అందరూ అనుకున్నప్పటికీ ఆమె జాయిన్ కాపోవడం గమనార్హం. ఆ సమావేశం జరిగిన తరువాత డీఈవో విధులకు జాయిన్ అయ్యారు. అలాగే గత నెల 18న ఎస్ఎస్‌బిఎన్‌లో పదో తరగతి పరీక్షల సిఎస్, డివోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఆర్జేడీ హాజరయినప్పటికీ....డీఈవో మాత్రం హాజరు కాకపోవడం గమనార్హం. పదో తరగతి పరీక్షల ఫలితాలు పెంపు కోసం, పరీక్షల విధులు బాగా నిర్వహించడానికి హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఆ సమావేశాలు మంచి అవకాశం. కానీ డీఈవో కీలకమైన ఆ రెండు సమావేశాలకు హాజరు కాకపోవడం గమనార్హం. గత నెల 20న కూడేరు, 21న గార్లదిన్నె మండలంలోని పలు పాఠశాలలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేసి హైస్కూల్స్, మోడల్‌స్కూల్స్‌లో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. టీచర్లతో సమావేశం నిర్వహించి పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు కోసం సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. డీఈవో జాయిన్ అయి నెల రోజుల్లో ఆ రెండు రోజులు మినహా మిగిలిన ఏ రోజు కూడా పాఠశాలలను తనిఖీ చేయకపోవడం గమనార్హం. అనంత సంకల్పం పర్యవేక్షణకు డీవైఈవోకు ఉత్తర్వులు అందజేస్తామని డీఈవో గత నెల 17న మీడియాకు చెప్పడం జరిగింది. కానీ ఇంత వరకు పర్యవేక్షణ చేయడానికి డీవైఈవోకు ఎలాంటి ఉత్తర్వులు అందజేయకపోవడాన్ని చూస్తే పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు పట్ల డీఈవో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు ప్రస్తుతం మూడు రోజులు వరుసగా మూడు రోజులు పాఠశాలలకు సెలవులు రావడం జరిగింది. పదో తరగతి పరీక్షలు ఈనెల 18 నుంచి అంటే వారం రోజులకు ప్రారంభం అవుతాయి. ఉన్న వారం రోజుల సమయంలో అయినా డీఈవో పాఠశాలలను తనిఖీ చేస్తుందా? లేదా?, అనంతసంకల్పం పర్యవేక్షణ చేయడానికి డీవైఈవోకు ఉత్తర్వులు ఇస్తుందా? ఇవ్వదా? అన్నది వేచి చూడాల్సిందే.

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం

బిజీగా ఉండడం వలన తనిఖీలకు వెళ్ళలేదు : డీఈవో బి.వరలక్ష్మి

ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షల ఏర్పాట్లుతో పాటు తాజాగా జరిగిన గ్రూప్-2, టెట్ పరీక్షల వలన బిజీగా ఉన్నామని, అందువలనే పాఠశాలల తనిఖీలకు వెళ్ళలేకపోయాను. అనంత సంకల్పం సగం పూర్తి అయిన తర్వాత నేను జిల్లాకు వచ్చాను. పర్యవేక్షణ కోసం డీవైఈవోలకు ఫిజికల్‌గా ఆదేశాలు ఇచ్చాము. పర్యవేక్షణకు ఉత్తర్వులు ఇచ్చే విషయాన్ని పూర్తిగా కనుకుంటాను. పాఠశాలలను కూడా తనిఖీలు చేస్తాను. ఉత్తీర్ణత పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాము.

అనంత రాజకీయం హాట్..హాట్..

మొదటిపేజి తరువాయి.. తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎన్నికల్లో బరిలో దిగే టిడిపి అభ్యర్థులు నారాలోకేస్ పర్యటనను విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్న అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి రెండు రోజుల లోకేష్ పర్యటనలో పాల్గొంటుండటం హాట్ టాపిక్‌గా మారింది. లోకేష్ పర్యటన ద్వారా మళ్లీ రాజకీయంగా గ్రాండ్‌ఎంట్రీ ఇచ్చేందుకు జెసి పవన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గత 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్‌కు టిడిపి తరుపున పోటీ చేసి తలారి రంగయ్య చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరుపున అనంతపురంపార్లమెంట్ నుంచి బరిలో దిగాలని గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇటీవల టిడిపి అధినతే చంద్రబాబునాయుడు పెనుకొండ సభకు వచ్చినప్పుడు మాజీ ఎంపి జసి దివాకర్‌రెడ్డి సభ వేదికపైన ప్రత్యేకంగా చంద్రబాబుతో గుసగుసలాడటం కనిపించింది. అనంతపురం పార్లమెంట్ టికెట్ జెసి పవన్‌రెడ్డికి ఇస్తే ఎన్నికల ఖర్చు అంతా పెట్టుకుంటామని జెసి దివాకర్‌రెడ్డి అడిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటనలో జెసి పవన్‌రెడ్డి పాల్గొంటుండటం చర్చనీయాంశంగా మారింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపికి ఇచ్చే సీట్లు ఏవి..?

టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పొత్తులు కుదుర్చుకున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించారు. పొత్తుల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ హిందూపురం పార్లమెంట్, ధర్మవరం శాసనసభ స్థానం విషయంలో గట్టిగాపట్టుపడుతోంది. ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపి తరుపున పోటీ చేయాలని ఉన్నారు. హిందూపురం లోక్ సభ నుంచి రెండు మూడు పేర్లు ప్రతిపాదనలో ఉన్నప్పటికీ పరిపూర్ణానంద స్వామిజీ బిజెపి టికెట్ ఇచ్చే అవకాశం మెండుగా ఉంది. పొత్తుల్లో భాగంగా హిందూపురం కేటాయిస్తే పరిపూర్ణానందస్వామికే టికెట్ దక్కే అవకాశం మెండుగా ఉంది. ఇదిలా ఉండగా అనంతపురం పార్లమెంట్ టికెట్‌ను బిజెపికి తరుపున కె.చిరంజీవిరెడ్డికి ఇవ్వాలని బిజెపి తరుపున బిజెపి నాయకులు కె.చిరంజీవిరెడ్డిని, అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ఢిల్లీలో బిజెపి పెద్దలను కలిసినట్లు తెలిసింది.

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గెలుపులో ప్రతి కార్యకర్త సైనికుడుగా పనిచేయాలి

-సంక్షేమమే ధ్యేయంగా అర్హత ఉన్న ప్రజలందరికీ అందజేసిన ఘనత సిఎందే

-మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే ధీమా జగనన్నదే..

కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం, మార్చి 9 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్తా సైనికుడుగా పనిచేయాలని, రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా అర్హత ఉన్న అందరు పేదవారికి సంక్షేమ పథకాలను 99శాతం అందించిన ఘనత ప్రభుత్వానిదేనని, ఏ ఇంటికైనా మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని విజ్ఞప్తి చేసే ధైర్యం జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని అన్నారు. తన రాజకీయ అనుభవంతో రాష్ట్రానికి గాని, ప్రజలకు గాని ఏమి చేసారో చెప్పుకోలేని స్థితిలో చంద్రబాబునాయుడు పొత్తులపై ఆధారపడి, జిత్తులతో అధికారం కోసం అర్రులు చాస్తున్నారని ఎద్దేవా చేసారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందని, అభివృద్ధి చేసే బాధ్యతను కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్యకు అప్పగించాలని, అదేరీతిలో అనంతపురం ఎంపి అభ్యర్థిగా శంకర్‌నారాయణను అధిక మెజారిటీ గెలిపించి సంక్షేమం-అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాముల్లు కావాలని, రెండోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తోడ్పాడు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం వైకాపా అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణలు మాట్లాడుతూ అభివృద్ధి-సంక్షేమంలో ప్రజల కోసం నిజాయితీగా పనిచేయడం కోసమే తాను పాటుపడతామని రానున్న ఎన్నికల్లో ఓటు అనే అయుధంతో అవినీతి, అక్రమాలకు, జిమ్మిక్కులకు పాల్పడే తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి, జిల్లాఅధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా నాయకులు మీసాల రంగయ్య, స్థానిక నాయకులు రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీమంత్రి లక్ష్మీదేవి కోడలు చందనా శివాజీ, నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన వైకాపా నాయకులు, ప్రజాప్రతినిదులు, గృహసారథులు,క్లస్టర్ ఇన్‌చార్జులు, సచివాలయ కో-ఆర్డినేటర్లు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నాడెందుకు విడిపోయారు.. నేడెందుకు కలుస్తున్నారు

- బిజెపి, టిడిపి నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలి

- వైసీపీతోనే బిసిల సంక్షేమం సాధ్యం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

నాయీబ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త

2014 ఎన్నికలసమయంలో బిజెపి, టిడిపి, జనసేన నేతలు కలిసి పోటీ చేసి అధికారాన్ని అనుభవించి 2019 ఎన్నికలనాటికి ఎందుకు విడిపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి కార్యాలయంలో శనివారం నాయీబ్రాహ్మణ కార్పోరేషన్‌డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఐవైస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయీబ్రాహ్మణుల్లోని వాయిద్య కళాకారులను ఆదుకోవాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా గుర్తింపు కార్డులను అందిస్తున్నారన్నారు. గుర్తింపు కార్డులతోపాటు నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌ను సైతం అందిస్తున్నారని గుర్తు చేశారు. నాయీబ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల ద్వారా పెన్షన్ సౌకర్యాన్ని అందుకునే సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో బిసిల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం అత్యధికప్రాధాన్యత ఇస్తోందన్నారు. బిసిలంతా వైసీపీ వెంటనే నడుస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతో అన్ని పార్టీలు ఏకమవుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు పొత్తుపెట్టుకోవడం సహజసమన్నారు. అందుకు భిన్నంగా సిద్ధాంతాలు లేకుండా బిజెపి, టిడిపి, జనసేనలు ఏకమవుతు హాయారం..గాయారాంలుగా వ్యవహరిస్తున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో తిరుపతి వేదికగా నరేంద్రమోదీ, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు ఉమ్మడిగా పోటీ చేస్తున్నామని తమను గెలపిస్తే విభజిత రాష్ట్రాన్ని అభివృద్ధి చ ఏస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి, టిడిపిలు అధికారాన్ని పంచుకుని, పోలవరం నిర్మాణం ఎందుకు చేయలేకపోయారని, ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. రాజకీయంగా ఎన్ని పార్టీలు ఏకమైనా ప్రజలంతా వైసీపీ వైపే ఉన్నారని,రానున్న ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఆదరిస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నేతలు బంకు శీన, రామకృష్ణ, శివకుమార్, మంజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

నూతన భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

భవనాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారానికి పూనుకున్నాయన్నారు. ప్రజలకు మరింత మంచి జరగాలన్న ఉద్దేశ్యంతోనే గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపిమాధవి, మార్కెట్ యార్డుచైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, మండల కన్వీనర్ మోహన్, గ్రామ సర్పంచు జయలక్ష్మి, ఎంపిటిసి శీలమ్మ, మాజీ సర్పంచు తిమ్మారెడ్డి, పాల్గొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, మార్చి 9 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మండలంలో దోసలుడికి గ్రామంలో 50 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్